# వచ్చేది బీఆర్ఎస్ సర్కారే..

- రాష్ట్రంలో హంగ్ ఏర్పడడమనేది అవాస్తవం
- సీఎం కేసీఆర్ హయాంలో అందరికీ లబ్ధి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో విస్తృత పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభం

వనపర్తి, అక్టోబర్ 7 : అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని వనపర్తి, ఖిల్లాఘనపురం మండలాల్లో పలు జీపీ భవనాలు, రజక, వాల్మీకి, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రికి డప్పులు, భాజాలతో ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సాగునీటి రాకతో పల్లెల స్వరూపం పూర్తిగా మారిందన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో వందేండ్ల భవిష్యత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలు వేసిందన్నారు. ఉన్నతమైన లక్ష్యం, ముందుచూపుతో ప్రణాళికాబద్ధంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని వివరించారు. రాబోయే ఎన్నికల్లో పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అంతకుముందు అంకూర్‌లో యువకులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు శారద, రామేశ్వరి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాములమ్మ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గ్రామాలకు మహర్దశ**

పెబ్బేరు, అక్టోబర్ 7 : రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బీటీరోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ చేకూరుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాంపురం నుంచి రామమ్మపేట, రంగాపురం నుంచి రాంపురం, పాతపల్లి నుంచి నాగసానిపల్లి, గుమ్మడం క్రాస్ రోడ్డు నుంచి తిప్పాయిపల్లికి నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్డు వసతి కల్పించడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎంపీపీ శైలజ, జెడ్పీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి, సర్పంచులు బస్వరాజు, రవీందర్, గట్టన్న, పద్మ, ఎంపీటీసీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

శ్రీరంగాపురం, అక్టోబర్ 7 : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. నాగసానిపల్లిలో రూ.కోటీ 30లక్షలతో, నాగరాలలో రూ.కోటీ 20లక్షలతో నిర్మించిన బీటి రోడ్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి చెరువు నిండి పంట పొలాలతో గ్రామాలు పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. అనంతరం నాగసానిపల్లి చెరువును పరిశీలించి ట్యాంక్‌బండ్‌ను తలపిస్తున్నదన్నారు. చెరువు కట్టపై ఆహ్లాదాన్ని పంచే మొక్కలు నాటాలని సర్పంచ్ ఆంజనేయులుకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎంపీపీ గాయత్రి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోపాల్‌పేట మండలంలో..**

గోపాల్‌పేట, అక్టోబర్ 7 : మండలంలోని పొల్కె పహాడ్ గ్రామంలో శనివారం పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. రూ.15లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, రూ.15లక్షలతో నిర్మించిన వాల్మీకి కమ్యూనిటీ భవనంతోపాటు కర్ణమయ్యకుంట తండా నుంచి లక్ష్మీదేవమ్మపల్లి వరకు, కర్ణమయ్యకుంట వెనికి తండా నుంచి రైతుల పొలాలకు రూ.38లక్షలతో ఏర్పాటు చేసిన ఫార్మేషన్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భార్గవి, ఎంపీపీ సంధ్య, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాములు, సర్పంచ్ రజిని, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతియాదవ్, అధికారులు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అంకూర్‌లో యువకులకు స్పోర్ట్ స్కిట్ అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**సాగు విస్తీర్ణం పెరిగింది**

జడ్చర్ల, అక్టోబర్ 7: జడ్చర్లలోని బాదేపల్లి పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో నాబార్డు నిధులు రూ.1.87కోట్లతో నిర్మించిన (2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం) గోదాంను శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోదాంల నిర్మాణానికి స్థలం ఇచ్చిన రైతులు, సహకరించిన వారితోపాటు సింగిల్‌విండో పాలకవర్గాన్ని మంత్రి, ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. అనంతరం ఇటీవల బీజేపీ నాయకులు రాష్ట్రంలో హంగ్ వస్తుందని చేసిన వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. హంగు లేదు.. బొంగు లేదు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ అనుకూల విధానాలతో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. దీంతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో ఇదివరకు ఉన్న వేర్‌హౌస్ గోదాంల నిల్వ సామర్థ్యం 4లక్షల మెట్రిక్‌టన్నులేనన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70లక్షల సామార్థ్యానికి పెంచామన్నారు. జడ్చర్ల పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో పీఏసీసీఎస్ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ ఆరెకరాల భూమిని తీసుకొని 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాంను నిర్మించామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లక్ష్మి, సర్పంచ్ ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు లత, నవనీత, కొండల్, ముడా డైరెక్టర్ ఇంతియాజ్‌ఖాన్, శ్రీకాంత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్లు నర్సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

**ప్రతి కుటుంబానికి లబ్ధి**

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 7 : సీఎం కేసీఆర్ ఆలోచనా విధానాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతున్నదని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం బలీదుపల్లి, కన్మనూరులో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంబండ వర్గాల అభివృద్ధితో ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తున్నదన్నారు. దేశమంతా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కావాలని కోరుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, అడ్డాకల్ ఎంపీపీ నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పెద్దమందడి మండల అధ్యక్షుడు వేణుయాదవ్, సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



# అభివృద్ధిని గుర్తించాలి

- రైతుల ఆకలి తీర్చేందుకు మార్కెట్ యార్డులో ఉచిత భోజనం
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు




ఏనుగొండలో యాదవ కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 7 : కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని ఆబ్కారీ, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తిరుమలహిల్స్‌లో నిర్మించే రెడ్డి సంఘం కన్వెన్షన్ హాల్, జేజేఆర్ గార్డెన్ సమీపంలో హజ్‌హౌస్, ఖురేషీ ఫంక్షన్ హాల్, ఏనుగొండలో యాదవసంఘం, బోయపల్లిలో రెడ్డిసంఘం కమ్యూనిటీ హాల్, తూర్పు కమాన్ వద్ద జామియా మసీద్ సమీపంలో కమ్యూనిటీ హాల్, మార్కెట్ యార్డు సమీపంలో ఈద్గా ప్రహరీ పనులకు శంకుస్థాపనలు, భూమిపూజ చేశారు. కొత్తగంజిలో గ్రంథాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్ని రంగాల్లో రాష్ట్రం దూసుకుపోతున్నదన్నారు. ఎన్నికల వేళ మాయమాటలు చేప్పే వారిని నమ్మొద్దని, కండ్ల ముందు జరుగుతున్న అభివృద్ధిని గమనించాలన్నారు. హజ్‌హౌస్ నిర్మాణాన్ని కొంతమంది అడ్డుకున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్‌లో మైనార్టీల కోసం 6 గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. వాటినే ఇంటర్‌కు అప్‌గ్రేడ్ చేశామని, వచ్చే ఏడాది డిగ్రీ కళాశాలలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా చైర్మన్ వెంకన్న, డీసీసీబీ ఇన్‌చార్జి చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, వైస్‌చైర్మన్ గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు భోజనశాల ప్రారంభం**

పాలమూరు, అక్టోబర్ 7 : మార్కెట్ యార్డులో రైతుల కోసం రూ.27లక్షలతో నిర్మించిన ఉచిత భోజనశాల, రూ.30లక్షలతో నిర్మించిన వాటర్‌ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం హమాలీలు, దడవాయిలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మాట్లాడారు. మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొచ్చిన రైతుల ఆకలి తీర్చేందుకు ఉచిత భోజనశాల ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, డైరెక్టర్లు, వ్యవసాయ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# ప్రతిపక్షాలను నమ్మొద్దు

- సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- మద్దూరు మండలంలో గురుకుల, హైస్కూల్ భవనానికి శంకుస్థాపన
- హాజరైన కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్ 7 : ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాలు చెప్పే మాయమటలను నమ్మొద్దని ప్రజలకు సమాచార శాఖ మంత్రి పట్నం నరేందర్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. శనివారం మద్దూర్‌లో గురుకుల పాఠశాల నూతన భవన సముదాయనికి రూ.5కోట్లతో శంకుస్థాపన, రేణివట్లలో మన ఊరు–మన బడిలో భాగంగా హైస్కూల్ నూతన భవనానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిని గాలి కొదిలేసి, స్వార్థ రాజకీయాలు చేశారని విమర్శించారు. స్వరాష్ట్రంలో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం, పీఏసీసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, సర్పంచ్ అరుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

